క్లుప్తంగా

పది పరీక్షలకు రెండు కేంద్రాలు

మాకవరపాలెం: ఈ నెల 17 నుంచి జరగనున్న పదో తరగతి పరీక్షలకు మండలంలో రెండు కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు ఎంఈవో మూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం మాట్లాడుతూ స్థానిక ఉన్నత పాఠశాలతో పాటు తామరం కృపాకమల్ హైస్కూల్లో పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేశామన్నారు. కృపాకమల్ స్కూల్లో 232 మంది, మాకవరపాలెం ఉన్నత పాఠశాలలో 288 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారన్నారు. రోజు విడిచి రోజు జరిగే ఈ పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 వరకు కొనసాగుతాయన్నారు. కేంద్రాలకు 9 గంటలకే హాజరుకావాలన్నారు.

రోడ్డు మార్జిన్ వేలం ఖరారు



వేలం నిర్వహిస్తున్న మున్సిపల్ అధికారులు

నర్సీపట్నం: మున్సిపాలిటీ రోడ్డు మార్జిన్ వేలం పాట కిల్లాడ దుర్గారావుకు ఖరారైంది. మున్సిపల్ కార్యాలయంలో బుధవారం రోడ్డు మార్జిన్ ఆశీలు వేలం పాట నిర్వహించారు. చైర్‌పర్సన్ సుబ్బలక్ష్మి సమక్షంలో మున్సిపల్ కమిషనర్ జంపా సురేంద్ర, ఆర్ఐ నీలిమ ఈ వేలం చేపట్టారు. పది మంది పాటదారులు పోటీ పడ్డారు. జీఎస్టీతో కలిపి రూ.40.03 లక్షలకు దుర్గారావుకు పాట ఖరారైంది. గత ఏడాది జీఎస్టీతో కలిపి రూ.38.95 లక్షల ఆదాయం సమకూరింది. గతంతో పోలిస్తే ఈ ఏడాది ఆదాయం పెరిగిందని కమిషనర్ తెలిపారు.

కూలీలకు వంద రోజులు పనికల్పించాలి



ఫారంపాండ్‌ను పరిశీలిస్తున్న ఎంపీడీవో సీతామహాలక్ష్మి

మాకవరపాలెం: ఉపాధి కూలీలందరికీ వంద రోజుల పని కల్పించాలని ఎంపీడీవో సీతామహాలక్ష్మి సిబ్బంకి సూచించారు. బూరుగుపాలెంలో జరుగుతున్న చెరువు పూడిక తొలగింపు పనులను ఆమె బుధవారం పరిశీలించారు. అలాగే ఉపాధి నిధులతో నూతనంగా నిర్మించిన ఫారంపాండ్‌ను కూడా పరిశీలించి లక్ష్యాలను చేరుకోవాలన్నారు.

టెన్త్ విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ



విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ చేస్తున్న చక్రపాణి రాజు

రోలుగుంట: కొంతలం జెడ్పీ ఉన్నత పాఠశాల నుంచి పదో తరగతి పరీక్షకు హాజరు కానున్న 41 మంది విద్యార్థులకు హైదరాబాద్‌కు చెందిన క్షత్రియ యూత్ ఫెడరేషన్ వారి నిధులతో పరీక్ష సామగ్రి చేకూర్చారు. వాటిని ఇదే పాఠశాలకు చెందిన క్షత్రియ యూత్ సభ్యుడు అంగ్ల టీచర్ చక్రపాణి రాజు మిగిలిన టీచర్లతో కలసి విద్యార్థులకు బుధవారం అందజేశారు. అలాగే పదో తరగతి వీడ్కోలు కార్యక్రమానికి కూడా రూ.10వేలు జి.వి.ఆర్ రాజుకు అందజేశారు. కార్యక్రమంలో టీచర్లు సంతోషి, కిరణ్ కుమార్, వరలక్ష్మి, మత్స్యలింగం పాల్గొన్నారు.

ఆటోడ్రైవర్లు నిబంధనలు పాటించాలి

కె.కోటపాడు : ఆటోడ్రైవర్‌లు ప్రయాణ సమయాల్లో వాహన నిబంధనలను తప్పకుండా పాటించాలని కె.కోటపాడు ఎస్ఐ ఆర్.ధనుంజయ్ అన్నారు. కె.కోటపాడులో బుధవారం ఆయన ఆటోడ్రైవర్‌లతో సమావేశమయ్యారు. ఆటోలలో పరిమితికి మంచి పాసింజర్‌లను ఎక్కించరాదని, పాఠశాలలకు విద్యార్థులను తీసుకువెళ్ళే సమయాల్లో వారిని ఆటో వెనుక భాగంలో కూర్చోబెట్టరాదని తెలిపారు. బ్యాగ్‌లను ఆటోలకు వేలాడకుండా లోపల పెట్టుకోవాలని విద్యార్థులకు తెలపాలని, మితిమీరిన వేగంతో వాహనం నడపరాదని డ్రైవర్లను హెచ్చరించారు.

కూలీల బకాయిలు చెల్లించాలి

చీడికాడ: గ్రామీణ ఉపాధి హామి కూలీలకు చెల్లించాల్సిన బకాయిలను వెంటనే విడుదల చెయ్యాలని సీఐటీయు డివిజన్ కార్యదర్శి ఆర్.దేముడునాయుడు డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని వి.బి.పేట,శిరిజాం పంచాయితీలోని శివారు గ్రామాలైన గొప్పూరు, కొండెంపూడి,గదబూరు గ్రామాల్లో కూలీలతో కూడి పోస్టర్ విడుదల చేశారు. బకాయిలు చెల్లించండి లేదా తిండి పెట్టండంటూ నినాదాలు చేసారు. దేముడునాయుడు మాట్లాడుతూ మండలంలోని 23 పంచాయతీల్లో సుమారు కోటి రూపాయల మేర బకాయిలున్నాయని వెంటనే చెల్లించాలని అన్నారు.

ప్రజా సంక్షేమం కోసం అలుపెరగని పోరు







బోయిలకింతాడలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మాజీ డిప్యూటీ సీఎం బూడి



కె.కోటపాడులో జెండా ఆవిష్కరణ చేస్తున్న మండల పార్టీ అధ్యక్షుడు జగన్‌మోహన్

దేవరాపల్లి: వైఎస్సార్ ఆశయ సాధనే లక్ష్యంగా ఆవిర్భవించిన వైఎస్సార్‌సీపీ, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటాలు సాగిస్తూ ప్రజల పక్షాన నిలుస్తుందని మాజీ డిప్యూటీ సీఎం, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు బూడి ముత్యాలనాయుడు అన్నారు. మండలంలోని బోయిలకింతాడ గ్రామంలో వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు హాజరై మహానేత డా. వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచి వారి సమస్యలపై వైఎస్సార్‌సీపీ రాజీలేని పోరాటం సాగిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ చింతల బుల్లిలక్ష్మి, జెడ్పీటీసీ కర్రి సత్యం, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బూరె బాబురావు, కె.వి.రమణ, రొంగలి నారాయణమ్మ, కర్రి సూరినాయుడు, నాగిరెడ్డి శతారినాయుడు, చల్లా నాయుడు, గంధం రామకృష్ణ, పోతల రఘు వెంకట ప్రసాద్, కె.ఎస్.అప్పలనాయుడు, బండారు దేముడునాయుడు, రుత్తల రాంబాబు, చింతు రాము, గొర్లె కొండలరావు పాల్గొన్నారు.



మాడుగులలో జరిగిన వేడుకల్లో మాట్లాడుతున్న ఎంపీపీ రాజారామ్, రామధర్మజ తదితరులు

కె.కోటపాడు : దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి కాలం నాటి సువర్ణపాలనను అందించేందుకు ఆయన కుమారుడు వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీని స్థాపించారని ఎంపీపీ, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు రెడ్డి జగన్‌మోహన్ అన్నారు. కె.కోటపాడులో బుధవారం రెడ్డి జగన్‌మోహన్ ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ 15వ ఆవిర్భావ దినోత్సవం జరిపారు. పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలకు వివక్ష లేకుండా సంక్షేమాన్ని అందించడంతో పాటు రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా పాలన సాగించారని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు రొంగలి సూర్యనారాయణ, లెక్కల నాగ విజయలక్ష్మి, పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షుడు గొర్రుపోటు వెంకటరావు, ఎంపీటీసీ వర్రి రామునాయుడు, ఏటుకూరి రాజేష్, సర్పంచ్‌లు పైల పైడితల్లమ్మ, శ్రీకాంత్ శ్రీను, ఆకుల సాయిప్రసాద్, ఆదిరెడ్డి వెంకటరావు, రొంగలి రమేష్, ద్వారపూడి శ్రీను, బండారు దేముళ్లు, గంతకర్ల సతీష్, గేదెల ప్రసాద్, బొడ్డు శ్రీను పాల్గొన్నారు.

నర్సీపట్నం: నియోజకవర్గ కేంద్రమైన నర్సీపట్నం వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో బుధవారం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి, పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ప్రజల పక్షాన అనేక పోరాటాలు చేసి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి పార్టీని అధికారంలోకి తెచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు చింతకాయల సన్యాసిపాత్రుడు, రుత్తల యర్రాపాత్రుడు, మున్సిపల్ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్‌చైర్మన్ కోనేటి రామకృష్ణ, పార్టీ పట్టణ అధ్యక్షుడు ఏకా శివ, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు బయపురెడ్డి గణమ్మ, జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు, జిల్లా మహిళా అధ్యక్షురాలు లోచల సుజాత, పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడు బొడ్డు గోవిందరావు, నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు లెక్కల సత్యనారాయణ, చిటికెల వెంకటరమణ, లగుడు నాగేశ్వరరావు, శానపతి వెంకటరత్నం, లీగల్‌సెల్ అధ్యక్షులు మాకిరెడ్డి బుల్లిదొర, యూత్ అధ్యక్షులు తమరాన శ్రీనివాసరావు, విద్యార్థి విభాగం నాయకులు కిల్లాడ శ్రీనివాసరావు, సుర్ల నాయుడు, కౌన్సిలర్ వీరమాచినేని జగదీశ్వరి, ఎస్సీ సెల్ నాయకులు మామిడి శ్రీను, అల్లంపల్లి ఈశ్వరరావ కోఆప్షన్ సభ్యులు షేక్ రోజా, శారదా, దేవత అరుణ తదితరులు పాల్గొన్నారు.



పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్

మళ్లీ మాడుగుల కోటపై వైఎస్సార్‌సీపీ జెండా ఎగరాలి

మాడుగుల : గ్రామ స్థాయిలో వైఎస్సార్ సీపీకి పూర్వవైభవం తీసుకురావడానికి ప్రతి కార్యకర్త సైనికునిలా పని చేయాలని ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకట రాజారామ్ పిలుపు నిచ్చారు. బుధవారం స్థానిక పాత బస్టాండ్ వద్ద వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షుడు వేమవరపు రామధర్మజ అధ్యక్షతన జరిగిన వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమంలో మాట్లాడారు. రాష్ట్రంలో రాజన్న సువర్ణపాలన తిరిగి తీసుకురావడానికి, బడుగు బలహీన వర్గాలను బలోపేతం చేయడానికి మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్‌సీపీని స్థాపించారని అన్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పాలన అందించి దేశానికే ఆదర్శంగా నిలిచారని వివరించారు. వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షుడు రామధర్మజ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలు నిలబెట్టకపోవడంతో పాటు అర్హత ఉన్నవారికి పథకాలు అందజేయడంలో విఫలమైందన్నారు. గ్రామ స్థాయిలో వైఎస్సార్ సీపీ బలోపేతం చేసి మళ్లీ వైఎస్సార్ సీపీ జెండా రెపరెపలాడేలా అంతా సన్నద్ధం కావాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, జిల్లా ఆర్యవైశ్య సంఘ ఉపాధ్యక్షుడు దేవరాపల్లి శ్రీనివాసరావు, సర్పంచ్ ఎడ్ల కళావతి, ఎంపీటీసీలు పొలిమేర విజయలక్ష్మి, కుక్కర మహేశ్వరి,కోఆప్షన్ మెంబరు షేక్ ఉన్నీషా, పార్టీ నాయకులు సయ్యపురెడ్డి సత్తిబాబు, ఎడ్ల హేమంత కుమార్, జవ్వాది వరహాలు, సమ్మంగి జగన్, సుందరరాజు,రాఖీ శ్రీను, అల్లంగి సంజీవరావు, ఎం.అప్పారావు, డి.రామచంద్రరావు, కాత వెంకటరమణ, శ్రీనాదు జగ్గారావు, వాసు పాల్గొన్నారు.

చీడికాడ :వరహాపురంలో వైఎస్సార్ విగ్రహం వద్ద బుధవారం ఉదయం వైఎస్సార్‌సీపీ 15వ ఆవిర్భావ దినోత్సవాన్ని పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. ముందుగా వైఎస్సార్ విగ్రహానికి పార్టీ సీనియర్ నేతలు, ఎంపీపీ కురచా జయమ్మనారాయణ మూర్తి, వైస్ ఎంపీపీ ధర్మిశెట్టి స్వాతికొండబాబు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాను పార్టీ మండల అధ్యక్షుడు గొల్లవిల్లి రాజుబాబు, సీడీసీ చైర్మన్ సుంకర శ్రీనివాసరావు, సీనియర్‌నేత చుక్కా అప్పలనాయుడు ఆవిష్కరించారు. కేక్ కట్ చేశారు. మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో పార్టీ నేతలు షేకు సూర్యనారాయణ, కొన అర్జున, కొల్లి శ్రీను, పాతాళం చిన్నంనాయుడు, సలాది గంగేషు, నందారపు రమణబాబు, బాయిశెట్టి వెంకటరమణ, సకాల రమణ, సంకర కొండబాబు, పరువాడ మహేష్ ఆర్మీనాయుడు, బలిజి దేముళ్లు,లాలం వెంకునాయుడు పాల్గొన్నారు.



బోయిలకింతాడలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న బూడి ముత్యాలనాయుడు

చోడవరం: వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు చోడవరంలో బుధవారం సంబరంగా జరిగాయి. పార్టీ కార్యాలయంలో కేక్ కట్‌చేసి స్వీట్లు పంచిపెట్టారు. ముందుగా పార్టీజెండా ఎగురవేశారు. అనంతరం కొత్తూరు జంక్షన్ వద్ద దివంగత మహానేత వై.ఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ఏకైక పార్టీ వైఎస్సార్‌సీపీ అని పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఏడువాక సత్యారావు అన్నారు. పార్టీ ఆవిర్భవించి 14ఏళ్లు గడిచినా అదే ఉత్సాహం, ప్రజా సేవయే లక్ష్యంగా పార్టీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డితోపాటు దిగువస్థాయి కార్యకర్త వరకూ అందరూ పనిచేస్తున్నారన్నారు. గతంలో ఏ ప్రభుత్వాలు చేయలేనన్ని ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డిదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు బొగ్గు శ్యామల, జెడ్పీటీసీ దొండా రాంబాబు, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు పుల్లేటి వెంకటేష్, ఎంపీపీ గాడి కాసు, గాడి అప్పారావు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ పల్లా నర్సింగరావు , సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు నాగులాపల్లి రాంబాబు, కోఆపరేటివ్ బ్యాంక్ అధ్యక్షుడు దన్నిన వెంకట్రావు, శానాపతి సత్యారావు, మండల అధ్యక్షుడు దొడ్డి వెంకట్రావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఓరుగంటి నెహ్రూ, జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు బొడ్డేడ సూర్యనారాయణ, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు మొల్లి సోమునాయుడు పాల్గొన్నారు.



చోడవరం పార్టీ కార్యాలయం వద్ద పార్టీ జెండా ఎగుర వేస్తున్న పార్టీనాయకులు



చీడికాడ : వైఎస్సార్‌సీపీ జెండావిష్కరణ చేస్తున్న నేతలు



కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకొంటున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

సారా నిర్మూలనకు ఎక్సైజ్ శాఖ ప్రత్యేక చర్యలు

నర్సీపట్నం: నర్సీపట్నం ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో నాటుసారా తయారీ, విక్రయాలు, రవాణాను అరికట్టేందుకు నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా ఎక్సైజ్ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. సర్కిల్ పరిధిలోని పెదబొడ్డేపల్లి, మెట్టపాలెం, కొంతలం, పెదపేట, గుర్రాలమర్రి, గిడుతూరు, అప్పన్నదొరపాలెం ప్రాంతాల్లో సారా తయారీ స్థావరాలు ఉన్నాయి. క్యాన్లలో విక్రయదారులకు సారా సరఫరా చేస్తూ డబ్బులు సంపాదిస్తున్నారు. ఒక్కో ప్యాకెట్ రూ.10 నుంచి రూ.20 వరకు ఆయా ప్రాంతాల్లో వీటిని విక్రయిస్తున్నారు. నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా సారా తయారీ స్థావరాలపై ఎక్సైజ్ పోలీసులు విస్తృతంగా దాడులు చేపడుతున్నారు. సారా తయారీ, విక్రయించే వారిని సర్కిల్ పరిధిలో 181 మందిని గుర్తించారు. వారికి ప్రత్యేక కౌన్సెలింగ్ ఇచ్చారు. వారందర్నీ బైండోవర్ చేశారు. సారా తయారీకి బెల్లం విక్రయించే 16 మంది వ్యాపారులను గుర్తించారు. ఎక్కువ మొత్తంలో బెల్లం విక్రయించవద్దని కౌన్సెలింగ్ ఇచ్చారు. మరో వైపు దాడులు చేసి బెల్లం ఊట, సారా బట్టీలు ధ్వంసం చేసి, వంట పాత్రలను స్వాధీనం చేసుకుంటున్నారు. సారా తాగడం వల్ల కలిగే నష్టాలపై పట్టణాలు, వార్డులు, గ్రామాల్లో అవగాహన కల్పిస్తున్నారు. ఇందు కోసం ఎక్సైజ్ శాఖతో పాటు పోలీసు, రెవెన్యూ శాఖలు, సర్పంచ్‌లు, గ్రామ, వార్డు సభ్యులతో కలిసి కమిటీలు ఏర్పాటు చేసి సభలు నిర్వహిస్తూ, ప్రజల్లో చైతన్యం తెస్తున్నారు.



సారా తయారీ నిందితులతో ఎక్సైజ్ సీఐ సునీల్ కుమార్, సిబ్బంది

వినకపోతే పీడీ యాక్టు



సారా విక్రయ, తయారీదారులను గుర్తించి కౌన్సెలింగ్ ఇస్తున్నాం. బెల్లం వ్యాపారులకు కూడా అధిక మొత్తంలో బెల్లం విక్రయించవద్దని సూచించాం. పలువురిపై బైండోవర్ కేసులు పెట్టాం. నాటుసారా తయారీ, విక్రయాలు, రవాణా చేసే వారు ఇక నుంచి మానుకోవాలని ఆదేశాలు ఇచ్చాం. సారా తయారీ, విక్రయందారులు పట్టుబడితే రూ.2లక్షలు అపరాధ రుసుం విధిస్తున్నాం. అయినా తీరు మార్చుకోకపోతే పీడీ యాక్టు నమోదుకు చర్యలు తీసుకుంటాం.

– కె.సునీల్ కుమార్, ఎక్సైజ్ సీఐ, నర్సీపట్నం

మోదకొండమ్మ ఆలయానికి విరాళం



ఎం. కోడూరులో మోదమాంబ ఆలయంలో విరాళం అందజేస్తున్న దాతలు

మాడుగుల రూరల్: మండలంలో ఎం. కోడూరు గ్రామ దేవత మోదకొండమ్మ ఆలయానికి స్థానికులు పేలూరు గణేష్, ప్రవల్లిక దంపతులు రూ.20వేలు ఆర్థిక సాయం అందించారు. సర్పంచ్ గొల్లవిల్లి సంజీవిరావుకు ఈ విరాళం బుధవారం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు శ్రీనివాసశర్మ, ఎంపీటీసీ సభ్యులు ముమ్మిన రమణబాబుతో పాటు స్థానికులు పడాల అప్పలనాయుడు, కలిమి గోపాల్, చిరంజీవి, నాయుడు పాల్గొన్నారు.

కోదండరాముడిని దర్శించుకున్న బూడి



స్వామివారి సన్నిధిలో బూడి ముత్యాలనాయుడు

కె.కోటపాడు : కింతాడలో కోదండ రామాలయం ప్రారంభోత్సవం, విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు బుధవారం ఘనంగా జరిగాయి. మూడు రోజులుగా ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమాలను అర్చకులు రమేష్‌బాబు ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించారు. బుధవారం పూర్ణాహుతి, దర్ప దర్శనం, యంత్ర ప్రతిష్ఠ అనంతరం భక్తులకు సీతారాముల దర్శనభాగ్యాన్ని కల్పించారు. స్వామివారిని మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు, ఎంపీపీ జగన్‌మోహన్ దర్శించుకున్నారు.



మాజీ డిప్యూటీ సీఎం బూడిని సన్మానించిన కమిటీ సభ్యులు

చీడికాడ : మండలంలోని తునివలసలో పునఃనిర్మించిన శ్రీ సీతారామాంజనేయస్వామి నూతన ఆలయం, పరివారదేవతా విగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమం బుధవారం అత్యంత ఘనంగా ముగిసింది. మూడు రోజుల నుంచి ప్రతిష్ఠపూజా కార్యక్రమాల నిర్వహణ సర్పంచ్ పడాల హైమ, శ్రీను దంపతుల చేతుల మీదుగా జరిగాయి. బుధవారం విగ్రహాల ప్రతిష్ఠ వైభవంగా జరిపారు. మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు పాల్గొని స్వామికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు.

టెన్త్ పరీక్షలకు ముమ్మరంగా ఏర్పాట్లు

మాడుగుల రూరల్: ఈ నెల 17 వ తేదీ నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు ఏర్పాట్లు చేస్తున్నట్టు ఎంఈవో-2 బి. దేముడమ్మ బుధవారం తెలిపారు. మండలంలో ఐదు పరీక్ష కేంద్రాల ద్వారా 709 మంది రెగ్యులర్, 73 మంది ప్రైవేటు విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని తెలిపారు. మాడుగుల జిల్లా పరిషత్ బాలుర పాఠశాల పరీక్ష కేంద్రంలో 105 మంది రెగ్యులర్, 34 మంది ప్రైవేటు విద్యార్థులు, మాడుగుల జెడ్పీ బాలికలు పాఠశాల పరీక్ష కేంద్రంలో 138, కె.జె.పురం జిల్లా పరిషత్ హైస్కూలు పరీక్ష కేంద్రంలో 162 మంది రెగ్యులర్, ఏడుగురు ప్రైవేటు విద్యార్థులు, ఒమ్మలి జిల్లా పరిషత్ హైస్కూలు పరీక్ష కేంద్రంలో 153 రెగ్యులర్, 30 మంది ప్రైవేటు విద్యార్థులు, తాటిపర్తి గిరిజన సంక్షేమ బాలికల హైస్కూలులో 151 మంది రెగ్యులర్, 2 ప్రైవేటు విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని తెలిపారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయని, పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు ఉదయం 9 గంటలకల్లా పరీక్ష కేంద్రం వద్దకు చేరుకోవాలని సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, పోలీసు బందోబస్తు ఉంటుందని తెలిపారు. తాగునీరు, వైద్య సదుపాయం, ప్రతి తరగతి గదికి విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని తెలిపారు.

ఉల్లాసంగా టెన్త్ విద్యార్థులకు వీడ్కోలు

మాడుగుల రూరల్: కె.జె.పురం జిల్లా పరిషత్ హైస్కూల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు ఘనంగా బుధవారం వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో 9 వ తరగతి విద్యార్థుల సహకారంతో టెన్త్ విద్యార్థులకు పరీక్ష సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పాఠశాల హెచ్ఎం వి.దాసు మాట్లాడుతు పదిలో ప్రతి విద్యార్థులంతా మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. పాఠశాల కమిటీ చైర్మన్ కర్రి సంతోష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.



కె.జె.పురం హైస్కూల్లో జరిగిన వీడ్కోలు సభలో విద్యార్థులు నృత్యం చేస్తున్న దృశ్యం

ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలి



వేచలం హైస్కూల్లో టెన్త్ విద్యార్థులకు హాల్ టికెట్‌లను అందజేస్తున్న హెచ్ఎం నర్సింహమూర్తి

దేవరాపల్లి: పరీక్షలంటే భయాన్ని వీడి ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని వేచలం హైస్కూల్ హెచ్ఎం డి.నర్సింహమూర్తి విద్యార్థులకు సూచించారు. ఈ మేరకు స్థానిక హైస్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు హాల్ టికెట్లను బుధవారం స్థానిక ఉపాధ్యాయులతో కలిసి ఆయన అందజేశారు. ఈ సందర్భంగా పరీక్షల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు సూచనలు చేశారు.

విజయీభవ..

నర్సీపట్నం: ఎంజేపీ బాలుర గురుకుల పాఠశాలలో బుధవారం పదో తరగతి విద్యార్థులకు ఆశీర్వాదం కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపాల్ రూపా, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులకు అక్షింతలు వేసి విజయీభవ అంటూ దీవించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల కాళ్లకు నమస్కరించి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థుల్లో భరోసా నింపేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. శత శాతం ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు పేరు తీసుకురావాలన్నారు. అనంతరం పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ లోవ, ఉపాధ్యాయులు సత్తిబాబు, రాజు, పద్మా, రజనీ, శ్రీదేవి, లక్ష్మీపార్వతి, సుబ్బారావు పాల్గొన్నారు.

ఎరకన్నపాత్రుడు సేవలు ఎనలేనివి

కె.కోటపాడు : ఉత్తమ సేవలతో ప్రజల అభిమానం పొందిన వ్యక్తి ఎరకన్నపాత్రుడు అని మాజీ డిప్యూటీ సీఎం, వైఎస్సార్‌సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు బూడి ముత్యాలనాయుడు అన్నారు. ఆర్లి గ్రామానికి చెందిన పోస్ట్‌మాస్టర్ బోళెం ఎరకన్నపాత్రుడు ఇటీవల మృతిచెందారు. దీంతో ఆయన సంతాప కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. సంతాప కార్యక్రమానికి హాజరైన బూడి ముత్యాలనాయుడు ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్, దేవరాపల్లి జెడ్పీటీసీ కర్రి సత్యం, మాజీ సర్పంచ్ బోళెం కృష్ణారావు, సర్పంచ్ బోళెం సందీప్, సత్యనారాయణ, బండారు శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, బండారు ముత్యాలనాయుడు పోస్ట్‌మాస్టర్ ఎరకన్నపాత్రుడు సేవలను కొనియాడారు.



ఆర్లిలో ఎరకన్నపాత్రుడు చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న మాజీ డిప్యూటీ సీఎం

చెట్ల నరికివేతపై ఫిర్యాదు

నాతవరం: కోర్టు కేసు ఉన్న భూమిలోని చెట్లను నరికి వేశారని కొండ ధర్మవరం గ్రామానికి చెందిన బండిచిన్న లింగన్న తహసీల్దార్‌కు బుధవారం ఫిర్యాదు చేశారు. కొండ ధర్మవరం గ్రామంలో సర్వే నంబరు 115లో ఉన్న భూమి వివాదం కోర్టులో ఉందని తెలిపారు. ఎటువంటి అనుమతులు లేకుండా ఆ భూమిలోని టేకు చెట్లను నరికి గుట్టుగా తరలిస్తున్నారని ఆరోపించారు.

మిగులు ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు

- ఈ నెల 25లోపు రైతులు అమ్ముకోవాలి
- నర్సీపట్నం ఆర్డీవో రమణ

నాతవరం: రైతుల వద్ద ఇంకా మిగిలి ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని నర్సీపట్నం ఆర్డీవో వి.వి.రమణ తెలిపారు. మండల కేంద్రం నాతవరంలో వ్యవసాయ శాఖ సిబ్బందితో బుధవారం ఆయన సమావేశమయ్యారు. తర్వాత పొలాల్లో నూర్పిడి చేస్తున్న ధాన్యాన్ని స్వయంగా పరిశీలించి రైతులతో మాట్లాడారు. హిమగిరి రైస్ మిల్లులో ఇంత వరకు రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి వ్యవసాయ శాఖ అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈఏడాది ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం కొనుగోలు లక్ష్యాన్ని గత నెలలో పౌర సరఫరాల శాఖ అధికారులు అధిగమించారన్నారు. నాతవరం మండలంలో 5,623 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశారన్నారు. ధాన్యం కొనుగోలు నిలుపుదల చేయగా.. నాతవరం మండలంలో రైతుల వద్ద ఇంకా మిగిలిపోయి ఉన్నాయని, ఈ నెల 25వ తేదీలోపు 5 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని అధికారులు కొనుగోలు చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పాయకరావుపేట మండల వ్యవసాయ శాఖ ఏడీ ఉమాప్రసాద్, తహసీల్దార్ వేణుగోపాల్, సిబ్బంది పాల్గొన్నారు.